www.jananinadam.com

Follow :

జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

బుధవారం 04-11-2026

సంపుటి : 2 సంచిక : 177

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



2వ పేజీలో...

డెమోక్రాట్లు గెలిస్తే 'మిస్టర్ వీటో'గా మారిపోతా..

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

డెమోక్రాట్లు గెలిస్తే అన్ని నిర్ణయాలను వీటో చేస్తానన్న ట్రంప్‌మరోసారి అధ్యక్షుడిగా పోటీ చేయాలని ఉందని వ్యాఖ్యరాజ్యాంగం ప్రకారం మూడోసారి ఎన్నిక కావడం సాధ్యం కాదని అంగీకారం

తన సిబ్బందిపై విచారణలు జరిగితే ముందస్తు క్షమాభిక్షలు ఇస్తానని వెల్లడి

డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్నాయంటూ సర్వేలను తప్పుబట్టిన ట్రంప్

అమెరికా మధ్యంతర ఎన్నికల వేళ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో డెమోక్రాట్లు మెజారిటీ సాధిస్తే వారి ప్రతిపాదనలన్నింటినీ వీటో చేస్తానని హెచ్చరించారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని ఉ



వారిని సస్పెండ్ చేయవద్దు..

మంత్రి శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చురకలు

హైదరాబాద్ 03: రాష్ట్ర కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. పెద్దపల్లి జిల్లా రాజకీయాల్లో మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య విభేదాలు తాజాగా తెరపైకి వచ్చాయి. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన రాహుల్ గాంధీ సభకు హాజరుకాని ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులపై సస్పెన్షన్ వేటు వేయొద్దంటూ మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ వ్యంగ్యంగా లేఖ రాయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గతంలో పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు నేతలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు సభకు రాని నేతలపైనా అదే చర్య తీసుకోవద్దంటూ ఆయన చురకలు అంటించారు. నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ సభకు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

మురసు ఎఫెక్ట్.

తెలంగాణకు వర్ష గండం.. 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్..

హైదరాబాద్, నవంబర్03: మురసు తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 40 కి.మీ వేగంతో వీచే ఈదురుగాలులతో వరి కోతల వేళ రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుఫాన్ ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే 24 నుంచి 48 గంటల్లో రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఉరుములు,



మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు


హైదరాబాద్ 03: మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు వారి వ్యాపారాల విస్తరణకు పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు, విధానపరమైన సహకారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మహిళా పారిశ్రామికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (చిఇఇఅ)ను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. సచివాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు పారిశ్రామిక రంగంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు కేవలం చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా భారీ పరిశ్రమలు, స్టార్టప్‌లు, వివిధ వ్యాపార రంగాల్లోనూ తమదైన ముద్ర వేయాలన్నది ఈ కౌన్సిల్ ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.డిసెంబరు 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ నేపథ్యంలో ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు



ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై

ఈ-లాటరీ ని ప్రారంభించినమంత్రి పొన్నం

హైదరాబాద్ 03: నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ-లాటరీ ని మంత్రి పొన్నంప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ క్యూర్ ఏరియా కి సంబంధించి గోషామహల్ చాంద్రాయణ గుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లకు ఈ లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, హౌసింగ్ ఎండీ గౌతమ్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ-లక్కీ డ్రా విధానం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు 1.కోమల్ అనే మహిళ 2. బచల చైతన్య,3, మధుగుల



ఏఐ భూతం కాదు.. మానవాళికి ఊతం..

హబ్ ఏఐ ప్రొడక్ట్' లాంచ్ కార్యక్రమంలో కేటీఆర్

అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ శాఖల్లోకి ఏఐ

గ్రామీణ ప్రాంతాల్లోనూ ఐటీ కంపెనీలకు అవకాశం

తెలంగాణ యువత ఉద్యోగాల కోసం చూడటం కాకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

నానక్‌రామ్? రీడలోని షెరటాన్ హోటల్లో 'క్యాంపస్

'హబ్ ఏఐ ప్రొడక్ట్' లాంచ్ కార్యక్రమంలో కేటీఆర్

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను భూతంగా చూడొద్దని, మానవాళికి ఉపయోగపడే ఊతంగా, సాధనంగా వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వంలోని అన్ని శాఖలు, వ్యవస్థలతో ఏఐని అనుసంధానం చేస్తామని తెలిపారు. నానక్‌రామ్‌గూడలోని షెరటాన్ హోటల్లో సోమవారం నిర్వహించిన క్యాంపస్ హబ్ ఏఐ ఉత్పత్తి ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నలుగురు యువకులు కలిసి క్యాంపస్ హబ్ ఏఐని రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ నలుగురు యువకులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఉద్యోగాలు వెతుకునేవారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలనే వారి ఆలోచన ఆదర్శనీయమని అభినందించారు. యువత పెద్ద కలలు కనాలని, కొత్త ఆలోచనలతో ముందుకురావాలని సూచించారు. వైఫల్యాలను అనుభవాలుగా తీసుకొని, వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.గతంలో తెలంగాణలో ఐటీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తున్నదని చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం ఏఐ యుగంలోకి అడుగుపెడుతున్నదని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మనమూ మారాలని సూచించారు. ఏఐని కేవలం సాంకేతిక అభివృద్ధిగా కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే సాధనంగా ఉపయోగించాలని కోరారు. అవసరమైన చోటే ఏఐని వినియోగించాలని, దుర్వినియోగం చేయకూడదని పేర్కొన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడంతోపాటు నైపుణ్యాలను మెరుగుపరు చుకోవడం, రీ-సిల్లింగ్, అప్-సిల్లింగ్ అవసరమని చెప్పారు. వ్యవసాయంలో ఏఐతో ప్రయోగాలుబీఆర్ఎస్

నిర్మల్ బయలుదేరిన బీజేపీ నేతలు



హైదరాబాద్ 03: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ (ప్రభారి) సునీల్ బన్సల్ , బీజేపీ తెలంగాణ సహ-ఇంచార్జీ (సహ ప్రభారి)లు అభయ్ పాటిల్ (బెలగావి దక్షిణ్ ఎమ్మెల్యే, కర్ణాటక), రేఖా శర్మ (రాజ్యసభ సభ్యురాలు), మరియు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మంగళవారం బేగంపేట విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా నిర్మల్ కు బయలుదేరారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి రి నాయకత్వంలో నిర్మల్ లో జరగబోయే పాదయాత్రలో పాల్గొంటున్నారు.

మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



హైదరాబాద్03: మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పంటల కొనుగోళ్లు, విక్రయాల్లో పారదర్శకత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ ఆధారిత డిజిటల్ వ్యవస్థను రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల్లో అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి లావాదేవీ పారదర్శకంగా జరిగేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకోసం ఐటీ శాఖ సమన్వయంతో వారం రోజుల్లోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు.సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ యార్డుల ఆధునికీకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ పనితీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డుకు రైతు వచ్చినప్పటి నుంచి పంట విక్రయ ప్రక్రియ పూర్తయ్యే వరకు జరిగే ప్రతి దశను ఒకే డిజిటల్ వేదికపై నమోదు చేయాలని ఆదేశించారు. యార్డుకు వచ్చిన రైతుల వివరాలు, వారు తీసుకొచ్చిన పంట పరిమాణం, నాణ్యత, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల కార్యకలాపాలు, వేలం ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలన్నారు.డిజిటల్ విధానం ద్వారా మార్కెట్ యార్డుల్లో జరిగే లావాదేవీలను పర్యవేక్షించడంతో పాటు అక్రమాలు, అవకతవకలకు అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంటల తూకం, ధర నిర్ణయం, వేలం, విక్రయాలకు సంబంధించిన వివరాలు ఒకే వేదికపై నమోదైతే రైతులకు మరింత స్పష్టత లభించే అవకాశం

మురసు ఎఫెక్ట్.

తెలంగాణకు వర్ష గండం.. 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్..

మొదటిపేజీ తరువాయి...

మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు సంబంధిత జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం.. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై ఈ తుఫాన్ ప్రభావం కనిపించనుంది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలతో పాటు నిజామాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు చేరుకోవడం, పలు జిల్లాల్లో వరి కోతలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియలు కొనసాగుతుండటంతో ఈ అకాల వర్ష సూచన రైతాంగాన్ని కలవరపెడుతోంది. ఆకస్మిక ఈదురుగాలులు, తేలికపాటి వర్షాల వల్ల ఆరుబయట ఆరబెట్టిన ధాన్యం, కల్లాల్లోని పంట తడిసిపోయే



ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. రైతులు తగిన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టి, ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి భద్రపరుచుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, పాత భవనాల వద్ద ఉండొద్దని ప్రజలను అప్రమత్తం చేశారు.ఏపీలో తుఫాన్ తన ప్రతాపం చూపిస్తుంది. పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మన్యం, తూగో, పగో, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించింది. వర్షాలు ఈదురుగాలులతో ఇప్పటికే పలుచోట్ల చెట్లు విరిగివడడంతో పాటు పంటలు నీటమునిగాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు తుఫాన్ అనునిత్యం అప్రమత్తంగా ఉన్నట్లు ఏపీ సర్కార్ తెలిపింది. పంట నష్ట వివరాలను సేకరించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ప్రకటించింది.

ఏఐ భూతం కాదు.. మానవాళికి ఊతం..

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వ హయాంలో ఏఐ వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. 2020ని 'ఇయర్ ఆఫ్ ఏఐ'గా ప్రకటించి, వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై దృష్టి సారించామని తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలోని వీర్నపల్లిలో 'ఏఐ ఫర్ అగ్రికల్చర్ ఇన్నోవేషన్', 'సాగు బాగు' కార్యక్రమాల ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువచేసే ప్రయత్నం చేశామని చెప్పారు. పంట ఆకుల ఫొటోను మొబైల్ ద్వారా పంపితే తెగుళ్లు, వాటి నివారణకు సంబంధించిన సూచనలు అందించే విధానాన్ని ఉదాహరణగా వివరించారు. విద్యావ్యవస్థలో ఏఐ కీలక పాత్ర పోషించనున్నదని చెప్పారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యం, అవసరాలు వేర్వేరుగా ఉంటాయని, వాటికి అనుగుణంగా వ్యక్తిగత బోధన అందించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలకు సాంకేతిక పరిషారాలు చూపే ఉత్పత్తులఆవిషరణను స్వాగతించారు. క్యాంపస్ హబ్ ఏఐతోపాటు ఇతర ఉత్పత్తులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద??క ఐటీ పరిమితం కావొద్దుఐటీ పరిశ్రమల ఏర్పాటు హైదరాబాద్ కే పరిమితం కాకూడదని కేటీఆర్ చెప్పారు. వరంగల్, కరీంనగర్, నల్లగొండ, మహబూబ్నగర్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఐటీ సంస్థలు విస్తరించాలని ఆకాంక్షించారు. పరకాలలో డీజీ యోధా సంస్థను స్థాపించి స్థానికంగా సుమారు 267 మందికి ఉపాధి కల్పిస్తున్న రాకేశ్ను అభినందించారు. బెల్లంపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో యువత ఐటీ సంస్థలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తున్న ఉదాహరణలను ప్రస్తావించారు. పట్టుదల, సరైన ప్రణాళిక ఉంటే చిన్న పట్టణాల్లోనూ ఐటీ పరిశ్రమలు అభివృద్ధి చేయవచ్చని చెప్పారు. అన్నిప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంరెండేండ్ల తర్వాత కచ్చితంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, తాము వచ్చాక అన్ని ప్రభుత్వ శాఖలకు ఏఐని అనుసంధానం చేస్తామని కేటీఆర్ చెప్పారు. వ్యవసాయం, వైద్యం, విద్య సహా అన్ని రంగాల్లో వినియోగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఐటీ రంగాన్ని విస్తరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఏఐ మన ఆలోచన, వని, విద్య, జీవన విధానాల్లో మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ఇప్పటికే డ్రైవర్ లెస్ వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ల్యాండ్లైన్ ఫోన్ల నుంచి స్మార్ట్ఫోన్ల వరకు టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే కాలమంతా ఏఐదే కీలక పాత్ర అని చెప్పారు.



డెమోక్రాట్లు గెలిస్తే 'మిస్టర్ వీటో'గా మారిపోతా..

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి...

ందని, అయితే రాజ్యాంగ నిబంధనలు అందుకు అడ్డుగా ఉన్నాయని పేర్కొన్నారు. న్యూయార్క్ పోస్ట్ కాలమిస్ట్ మిరాండా డివైన్తో 'పాడ్ ఫోర్స్ వన్' పాడ్కాస్ట్లో మాట్లాడిన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో తమ పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ ఓటమి ఎదురైతే.. 'మిస్టర్ వీటో'గా మారతానని అన్నారు. నెల లేదా రెండు నెలల పాటు వరుసగా వీటోలు వేస్తే డెమోక్రాట్లు చర్చలకు వచ్చి ఒప్పందానికి అంగీకరిస్తారని వ్యాఖ్యానించారు. మూడోసారి పోటీపై ఆసక్తి: మరోసారి అధ్యక్షుడిగా పోటీ చేసే అవకాశం వస్తే తప్పకుండా బరిలో ఉండాలని ఉందని ట్రంప్ చెప్పారు. అయితే రాజ్యాంగంలోని నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయని అంగీకరించారు. అమెరికా రాజ్యాంగంలోని 22వ సవరణ ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా ఎన్నికవడానికి వీల్లేదు. ట్రంప్ 2016, 2024 ఎన్నికల్లో విజయం సాధించారు.ముందస్తు క్షమాభిక్షలు ఇస్తా: కాంగ్రెస్పై డెమోక్రాట్లు పట్టు సాధించి తనకు పనిచేసినవారిపై విచారణలు ప్రారంభిస్తే.. వారికి ముందస్తు క్షమాభిక్షలు ఇచ్చేందుకు సిద్ధమని ట్రంప్ వెల్లడించారు. గతంలో జనవరి 6 ఘటనకు సంబంధించి క్షమాభిక్షలు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు.డెమోక్రాట్లు అధిక్యంలో ఉన్నట్లు వెల్లడిస్తున్న సర్వేలను ట్రంప్ కొట్టిపారేశారు. అవి పక్షపాతంతో ఉన్నాయని ఆరోపించారు. రిపబ్లికన్లను సరిగా సర్వే చేయడం లేదని విమర్శించారు. డెమోక్రాట్లు ప్రతినిధుల సభ, సెనేట్తో పాటు భవిష్యత్తులో అధ్యక్ష పదవినీ గెలుచుకుంటే దేశం అంతమవుతుందని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై

ఈ-లాటరీ ని ప్రారంభించినమంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి...

మమత,4.గ్యాదరి నందిని,5. చిన్నపగ వీరమణి,6.అమరకీర్తి పేర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ చదివి వినిపించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి శుభాకాంక్షలు ప్రజా ప్రభుత్వం లో నియోజకవర్గానికి 5500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు,రెండవ దశలో 2 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. చాలా వరకు మొదటి దశ ఇల్లు పూర్తయ్యాయి ఫేజ్ మ్యానర్ లో వారికి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. గతంలో ఉపాధి ఒక దగ్గర ఉంటే ఇల్లు ఒక దగ్గర ఉండేది అక్కడ నిర్మించిన ఇళ్లలో ఉండే పరిస్థితి లేకుండే అలాంటి పరిస్థితి రావద్దని ఉపాధి ఎక్కడ ఉంటే ఇల్లు అక్కడే ఉండాలని నిర్ణయించాం, గుడిసెలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో, పార్టీ, కుల, మత సంబంధం లేకుండా అందరికీ ఈ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. మధ్యలో కట్టుకొని ఆపుకున్న వారికి, కొత్తగా ఇళ్లు లేని పేదలకు ఇవి వర్తిస్తాయి. అర్బన్ ప్రాంతాల్లో ల్యాండ్ అవైలబిలిటీ సమస్య మరియు కన్స్ట్రక్షన్ కాస్ట్ తేడా కారణంగా, నియోజకవర్గాల్లోనే స్థలాలు ఉన్నవారికే ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అర్హులైన పేదలందరికీ, ముఖ్యంగా సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి...

ఉంటుంది. ఏ దశలోనూ సమాచారం దాచిపెట్టకుండా, సంబంధిత వివరాలను అధికారులు పర్యవేక్షించేలా సాంకేతిక వ్యవస్థను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ అమల్లోకి వస్తే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ల నిర్వహణలో సాంకేతిక మార్పులకు మార్గం సుగమం కానుంది.మరోవైపు హైదరాబాద్ శివార్లలో నిర్మిస్తున్న కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ పనుల పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పండ్ల రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, పంటల



విక్రయాల్లో మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గించడం, మార్కెట్ మౌలిక వసతులను ఆధునికీకరించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోంది.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి...

చేసినట్లు సీతక్క వివరించారు. మహిళా పారిశ్రామికవేత్తలతో పాటు పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, ఇతర కీలక భాగస్వాములకు ఇందులో భాగస్వామ్యం కల్పించినట్లు తెలిపారు. మహిళలు ప్రారంభించిన వ్యాపారాలకు పెట్టుబడులు సమకూర్చడం, కొత్త మార్కెట్లను పరిచయం చేయడం, వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ విధానపరమైన మద్దతు అందించడం వంటి అంశాల్లో ఈ కౌన్సిల్ కీలక పాత్ర పోషించనుంది.మహిళా పారిశ్రామిక రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలను సమగ్రంగా విశ్లేషించి ప్రత్యేక శ్వేతపత్రాన్ని రూపొందించనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ శ్వేతపత్రాన్ని గ్లోబల్ సమిట్లో విడుదల చేస్తామని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, సాంకేతికంగా, విధానపరంగా ఎలాంటి సహకారం అవసరమో ఇందులో పొందుపరచనున్నారు. కౌన్సిల్ కన్వీనర్ పల్లపోళ్ల సీతతో పాటు పలువురు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నవీన్ మిత్తల్ సోమవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన పరిపాలనా బాధ్యతలను ఆయన చేపట్టారు.

వారిని సస్పెండ్ చేయవద్దు..

మొదటిపేజీ తరువాయి...

అయితే ఈ సభకు ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావుతో పాటు మంత్రి శ్రీధర్బాబు కూడా హాజరుకాలేదనే అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాసిన లేఖ పార్టీలో చర్చకు దారితీసింది. గతంలో కాకా ట్రస్టు ఆధ్వర్యంలో ఓ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు ఓ మహిళా ప్రజాప్రతినిధితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలపై సస్పెన్షన్ వేటు వేసిన విషయాన్ని వంశీకృష్ణ తన లేఖలో ప్రస్తావించారు. పిల్లలకు మంచి పని చేసినందుకే వారిపై చర్యలు తీసుకున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. అదే తరహాలో ఢిల్లీలో రాహుల్ గాంధీ నిర్వహించిన సభకు హాజరుకాని శ్రీధర్బాబు, మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులను కూడా సస్పెండ్ చేయాలని కోరాలా? అంటూ చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ, నాయకుల బాధ్యతలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. సభకు హాజరుకాని నేతలపై చర్యలు తీసుకోవాలనే వాదనను వ్యంగ్యంగా ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్బాబుకు రాసిన ఈ లేఖ ద్వారా పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తన అసంతృప్తిని వంశీకృష్ణ వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్లో మంత్రి శ్రీధర్బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వర్గాల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ లేఖతో ఆ విభేదాలు మరోసారి చర్చకు వచ్చాయి. అసలే ప్రజల్లో పార్టీ నాయకులపై వ్యతిరేకత ఉందని భావిస్తున్న తరుణంలో.. నేతల మధ్య అంతర్గత విభేదాలు పార్టీకి ఇబ్బందికరంగా మారుతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

గాలివానలు, ఎల్నినోపై అధికారులతో బిఎల్ఆర్ సమీక్ష



మిర్యాలగూడ 03: మిర్యాలగూడ: నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న ఆకస్మిక గాలి వానలు, రానున్న రోజుల్లో ఎల్నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అధికారులను ఆదేశించారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకస్మికంగా వీస్తున్న ఈదురుగాలులు, కురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు కలుగుతున్న నష్టాన్ని ఎప్పటికప్పుడు గుర్తించి, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎల్నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు గాలివానల సమయంలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం, ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు.

తల్లి మరణం.. తండ్రి జైలుకు.. అనాథగా మిగిలిన ఏడేళ్ల చిన్నారికి పోలీసుల అండ

చిన్నారి సంరక్షణ, భవిష్యత్తుకు భరోసా.. చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు



కరీంనగర్, నవంబర్ 03: తల్లి మరణం.. తండ్రి జైలుకు వెళ్లడంతో ఏడేళ్ల వయస్సులోనే అనాథగా మిగిలిన చిన్నారికి కరీంనగర్ రూరల్ పోలీసులు అండగా నిలిచారు. చిన్నారి భవిష్యత్తు, సంరక్షణ, విద్యను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో స్పందించిన పోలీసులు ఆమెను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జజెజ) అధికారులకు అప్పగించి భరోసా కల్పించారు.
గత నెల 25వ తేదీ రాత్రి మగపిల్లవాడు పుట్టలేదనే కారణంతో భార్యను హత్య చేసిన భర్త దావు చంద్రకుమార్ జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ దంపతులకు ఏడేళ్ల కుమార్తె దావు మహాన్య ఉంది. తల్లి హత్యకు గురికాగా, తండ్రి జైలులో ఉండటంతో చిన్నారి మహాన్య ఒంటరిగా మిగిలింది. మరోవైపు చిన్నారిని చూసుకోవాల్సిన తాత కూడా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమె సంరక్షణ, భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. చిన్నారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, ఆమె సంరక్షణ కోసం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు వెంటనే స్పందించి ఔట్రీచ్ వర్కర్ ఎన్. స్వరూపను పోలీస్ స్టేషన్కు పంపించారు. చిన్నారి భవిష్యత్తు, సంరక్షణ, విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆమె తాత సమక్షంలో కరీంనగర్ రూరల్ పోలీసులు చిన్నారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జజెజ) అధికారులకు అప్పగించారు.చిన్నారికి ఆత్మీయ వీడ్కోలుచిన్నారిని సురక్షిత సంరక్షణ కోసం అప్పగించే సమయంలో పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీస్ సిబ్బంది, ప్రజలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తల్లి మరణం, తండ్రి జైలుకు వెళ్లడంతో చిన్నారి ఎదుర్కొంటున్న పరిస్థితిని చూసి చలించిపోయారు. మహాన్యకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీస్ సిబ్బంది, ప్రజలు ఆమెకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ మానవీయ కార్యక్రమంలో చొరవ చూపిన ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఔట్రీచ్ వర్కర్ను ప్రజలు అభినందించారు.నేరాల నియంత్రణతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కూడా పోలీసుల బాధ్యత. ముఖ్యంగా తల్లిదండ్రుల సంరక్షణకు దూరమైన చిన్నారులకు భరోసా కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో కరీంనగర్ రూరల్ పోలీసులు చూపిన మానవీయత పలువురి ప్రశంసలు అందుకుంది.

నాగర్కర్నూల్ జిల్లాలో పోచమ్మ తల్లికి బోనం ఎత్తిన ఎన్,హేచ్,ఎం ఉద్యోగుల సమ్మె

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 3: ఉద్యోగ భద్రత కోసం ఎన్,హేచ్,ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె 22వ రోజు సమ్మె శిబిరంలో పోశమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు78 కేడర్ల ఎన్,హేచ్,ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ తమ కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అమ్మవారిని వేడుకున్న ఉద్యోగులు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన చీనవీ ఉద్యోగులకు అన్యాయం చేయడం బాధాకరమన్న జోజ నాయకులు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక సేవలందిస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి.78 కేడర్ల ఉద్యోగుల క్రమబద్ధీకరణే తమ ప్రధాన ఎజెండా అని స్పష్టం చేసిన చీనవీ జోజ జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ 22 రోజులుగా ఎండనకా, వాననకా సమ్మె చేస్తున్న ఉద్యోగులను చర్చలకు ఆహ్వానించాలని విజ్ఞప్తి.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి



కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసిన ఎన్,హేచ్,ఎం నాయకులు.కార్యక్రమంలో చీనవీ జోజ జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణతో పాటు శ్రీనివాసులు, హైమవతి, డా. జగన్, ప్రవీణ్, భీముడు, ప్రకాష్ తదితరుల పాల్గొన్నారు.

రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం...

ప్రజాసేతు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ కె. హరిత



జననినాదం,దహేగాం/ ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 03: జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ కె. హరిత స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

మంగళవారం దహేగాం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరితో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. తక్షణమే పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను అదే రోజు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

భూ సమస్యలు ఉన్న రైతులు సంబంధిత దరఖాస్తులను అధికారులకు సమర్పించాలని, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రజాసేతు యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి వద్ద నుంచే యాప్‌లోని క్యూ ఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపన్న రైతుకు కలెక్టర్ ఆపన్నహస్తంరెవెన్యూ సదస్సులో మానవీయత చాటుకున్న కలెక్టర్ కె. హరిత ఓ మహిళా రైతుకు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని హత్తిని గ్రామానికి చెందిన పెద్దల బాణక్క తన భూ సమస్య పరిష్కారం కోసం మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవడానికి అవసరమైన డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ వెంటనే రూ. 1,500 అందజేసి ఆమెకు అండగా నిలిచారు. కలెక్టర్ చేసిన సహాయానికి మహిళా రైతు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునవర్ షరీఫ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం...

అభివృద్ధికి అటవీ శాఖ తరపున సహకారం అందిస్తాం..

జిల్లా అటవీ అధికారి సిహెచ్ బాలమణి

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 03: ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని జిల్లా అటవీ అధికారి సీహెచ్. బాలమణి తెలిపారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధికి అటవీ శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

జిల్లా అటవీ అధికారి సీహెచ్. బాలమణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న వలు సమస్యలను సంఘం నాయకులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, హక్కుల రికార్డుల పట్టాల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై తమ అభ్యర్థనలను వివరించారు. ఆదివాసీ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన జిల్లా అటవీ అధికారి బాలమణి మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల అటవీ శాఖకు పూర్తి నిబద్ధత ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా అటవీ సంపదను కాపాడటంలో ఆదివాసీ ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అటవీ పరిరక్షణతో పాటు ఆదివాసీ ప్రజల అభివృద్ధికి కూడా శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులుకొరంగా మాలశ్రీ,నేర్పల్లి అశోక్, నల్లి దామోదర్, కార్యదర్శి
దిగిడ బక్కన్న, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు

తిర్యాణి మండలంలో కలకలం



జననినాదం,తిర్యాణి నవంబరు 03: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణానికి బాటలు వేయాల్సిన ఉపాధ్యాయుడే మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు తిర్యాణి మండలంలో కలకలం రేపాయి.గంభీరావుపేట గ్రామంలోని పీఎం శ్రీ ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గత మూడు రోజులుగా మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. పాఠశాల ప్రాంగణంలోనే మద్యం సేవిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానోపాధ్యాయుడి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో వేడుకలు నిర్వహించాలని విద్యార్థులు భావించగా, ఆయన మద్యం మత్తులో ఉండటంతో వేడుకలు నిర్వహించలేకపోయామని విద్యార్థులు తెలిపారు. గతంలోనూ ఇదే విషయాన్ని ఇళ్లలో చెప్పడంతో తల్లిదండ్రులు హెచ్చరించినా ప్రవర్తనలో మార్పు రాలేదని పేర్కొన్నారు.దీంతో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ప్రధానోపాధ్యాయుడిని నిలదీసి, స్థానిక ఎంఈఓ అంజయ్యకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఎంఈఓ హుటాహుటిన పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు.

పీఏసీఎస్ చైర్మన్ ఆగ్రహం...

ఘటనపై తిర్యాణి పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అలాంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ప్రధానోపాధ్యాయుడే మద్యం సేవించి విధులకు హాజరవడం, పాఠశాలలోనే మద్యం సేవిస్తున్నారనే ఆరోపణలు రావడం విచారకరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు సంబంధిత ఉపాధ్యాయుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ ముత్యం రాజయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి, విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 03: ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి, విద్యార్థులకు నకల నదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలు, సివిల్ పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, తరగతి గదులు, వసతి గృహాలు, వంటగది, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, ఇతర సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు, వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు. నీటిని వృథాను అరికట్టాలని, ప్రతి నీటి బొట్టును బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. నీటి వృథాకు కారణమవుతున్న లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల వివరాల నమోదు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలను నిర్దేశిత నమయంలోగా వూర్తి చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధాన భవనం వెలుపల లైటింగ్ సదుపాయం సరిగా లేని విషయాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈ డబ్ల్యు ఐ డి సి ఎఈ బషీర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గుత్తేదారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో రాణించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 03: యువత అన్ని రంగాలలో ముందుండాలని, దేశ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు--2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, వీధి నాటకాలు, చిత్రలేఖనం, కవితా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, ఇలాంటి పోటీలు యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆయా విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజనోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువతీ యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని ఆకాంక్షించారు. యువత తమలోని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సామాజిక సేవా కార్యక్రమాలలో విశేషంగా సేవలందించిన యువజన సంఘాల ప్రతినిధులను సన్మానించారు.అనంతరం వివిధ కేటగిరీలలో పోటీలలో పాల్గొని మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రవికృష్ణ, సంబంధిత అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలి

తిర్యాణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్

మాజీ ఎమ్మెల్యేకు వినతి



జననినాదం,తిర్యాణి నవంబరు 03: భారీ వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగించాలని తిర్యాణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్ అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసి కౌటాగాం, గోపేరా, నాగుగూడ గ్రామ పంచాయతీలకు వెళ్లే రహదారుల మరమ్మతుల కోసం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, పలుచోట్ల గుంతలు ఏర్పడటంతో గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రయాణాలు చేయడం కూడా కష్టంగా మారిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాత్లే మంజుల మధుకర్, దేవ్ బాయ్ కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

నాలుగు జిల్లాల క్రీడాకారుల హోరాహోరీ పోరు




జననినాదం,తిర్యాణి నవంబరు 03: మండల కేంద్రంలో జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తితో పోటీపడుతూ తమ ప్రతిభను చాటుకున్నారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.



క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికానం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మడావి శేకు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సమనపల్లి బ్రహ్మం, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్సెంగా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు, మడావి గోపాల్, పీడీలు మీనారెడ్డి, గుండం లక్ష్మణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మానవీయ కోణం..

పసిబిడ్డకు అండగా ఖాకీ!



హైదరాబాద్04: పోలీసు విధుల్లో బాధ్యతతో పాటు మానవత్వాన్ని చాటుకున్నారు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ మహిళా కోర్టు కానిస్టేబుల్ దీప.ఎల్.బి. నగర్ స్పెషల్ పోక్సో కోర్టుకు చంటి బిడ్డతో విచారణకు హాజరైన బాధితురాలు ఇబ్బంది పడకుండా, విచారణ సమయంలో ఆ పసికందును తన చేతుల్లోకి తీసుకుని తల్లిలా ఆలనా పాలనా చూశారు.ఖాకీలో మాతృత్వం, మానవీయతను చాటిన దీవను న్యాయవాదులు, పోలీసు సిబ్బంది అభినందించారు.

గిరిజన విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలి

ప్రతిభావంతులకు తగిన ప్రోత్సాహం అందించాలి

నైతం రాంచందర్, కొట్నాక గణపతి



జననినాదం,తిర్యాణి నవంబరు 03: గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆసిఫాబాద్ మార్కెట్ డైరెక్టర్, జవహర్ బాల్ మంచ్ జిల్లా ఛైర్మన్ నైతం రాంచందర్, తిర్యాణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్నాక గణపతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అండర్-17 బాలుర వాలీబాల్ జోనల్ స్థాయి ఎంపిక పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరైయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మాడవి షేకు, జోనల్ నోడల్ అధికారి మీనా రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు గుండం లక్ష్మణ్, క్రీడా నిర్వాహకులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



బెజ్జంకి03: బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నం, సాంబారు, మిల్ మేకర్ కూరలను పరిశీలిస్తూ కూరల నాణ్యత ఎలా ఉంది, రోజు మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా, విద్యార్థులకు సరిపోయేంత పెడుతున్నారా అని ఆరా తిశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం సరుకులు కూరగాయలు పర్యవేక్షణ చేస్తూ రుచికరంగా వండే విధంగా వంట సిబ్బంది తెలుపాలని, వండిన ప్రతి వంటకం విద్యార్థులకు సరిపడే విధంగా పెట్టాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. డైనింగ్ హాల్లో విద్యార్థులతో ఆప్యాయంగా పలకరిస్తూ ఆహారం రుచిగా ఉందా, గుడ్డు పెడుతున్నారా, సరిపోయిందా పెడుతున్నారా అని అడగ్గా, నిన్నటి రోజున ఏం కూర తో తిన్నారని ఆరా తీశారు. బాగా తినాలని ఆహారం బాగా తీసుకుంటేనే శారీరకంగా బలంగా ఉండి చదువుకోడానికి మానసికంగా దృఢంగా ఉంటారని సూచించారు. పాఠశాల వెనకాల పిచ్చి మొక్కలు చెత్తాచెదారం ఉన్నందున గ్రామపంచాయతీ సిబ్బందిని నెలకొకసారి వచ్చి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కి సూచించారు.పాఠశాల వాతావరణం చాలా బాగా ఉందని విద్యార్థులకు చదువు, భోజనం విషయంలో ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, సర్పంచ్ బొల్లం శ్రీధర్, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

భూముల రీసర్వే, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 03: భూముల రీ సర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో విజిలెన్స్ కేసుల పురోగతి, భూదాన్ భూములు, భూముల రీ-సర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పథకంలో పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, యూ ఎల్ సి భూములు, జీ.ఓ నం.59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పురోగతి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూదాన్ భూములకు సంబంధించిన నివేదిక, భూముల రీసర్వే ప్రక్రియ పురోగతి, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు, భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనునరించి వేగవంతంగా వరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ వరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవనరమైన చర్యలు చేవట్టాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో రీ నర్వే వనులు నమర్థవంతంగా కొనసాగుతున్నాయని, భూభారతి పెండింగ్ దరఖాస్తులు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అధికారుల నమన్వయంతో వరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జి.ఓ. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి, డి సెక్షన్ల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపై ప్రభుత్వ ఉక్కుపాదం



హైదరాబాద్04: ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందన్న ముందస్తు అంచనాలతో గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వం అప్రమత్తమైంది. భూగర్భ జలాలను అడ్డగోలుగా తోడేస్తూ, ప్రజల నీటి అవసరాలను వ్యాపారంగా మార్చుకుని లక్షల రూపాయలు ఆర్జిస్తున్న ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల యజమానులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అక్రమ బోర్లు, అనుమతులు లేని నీటి వ్యాపారానికి చెక్ పెట్టేందుకు హెచ్ఎండబ్ల్యూఎస్, హైడ్రా, హెచ్ఎండీఏ, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు రంగంలోకి దిగారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే..గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొందరు ప్రైవేట్ ట్యాంకర్ల యజమానులు ఎలాంటి నియంత్రణ లేకుండా బోర్లు తవ్వుతూ భూగర్భ జలాలను యథేచ్ఛగా తోడేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు నీటిని పెద్ద పెద్ద ట్యాంకర్లలో నింపి, ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారని అధికారులు గుర్తించారు.రాబోయే వేసవి పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని భూగర్భ జలాల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వాల్టా చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా నీటిని తోడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.ఇందులో భాగంగా ఈ నెల 1వ తేదీ నుంచి నిబంధనలను కఠినతరం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. భారీగా నీటిని తరలించే ట్యాంకర్లకు జెటర్ రింగ్ రోడ్డుపై అనుమతుల విషయంలో ఆంక్షలు విధిస్తూ, సంబంధిత జలమండలి, హెచ్ఎండబ్ల్యూఎస్, హైడ్రా, జెటర్ రింగ్ రోడ్డు అధికారులకు నోటీసులు జారీ చేశారు.అయితే ప్రభుత్వ నిర్ణయంతో తమ వ్యాపారాలకు భారీగా నష్టం వాటిల్లుతుందని భావిస్తున్న కొందరు ట్యాంకర్ల యజమానులు అధికారుల చర్యలను వ్యతిరేకిస్తున్నారు. 'మా దగ్గర డబ్బులు ఉన్నాయి.. నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు.. మీకెందుకు అభ్యంతరం?' అంటూ అధికారుల తీరుపై ప్రశ్నలు సంధిస్తున్నారు.మరోవైపు ప్రజల తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యత అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేసి, భవిష్యత్తు తరాలకు నీటి వనరులను కాపాడటమే లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు.

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 03: అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం మెయిన్ రోడ్డులో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా శ్రీనాథ్ ట్రేడర్స్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బి.పి.టి, హెచ్.ఎం.టి. తదితర రకాల బియ్యంను ప్రభుత్వ నిర్దేశిత ధరలకు అందించేందుకు గజానన్ ఇండస్ట్రీస్ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. రా రైస్ బ్యాగ్ ను 1430 రూపాయలు, హెచ్.ఎం.టి స్టీమ్ రకం బియ్యం బస్తా 1898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. వట్టణంలోని చున్నంబట్టివాడ నమీవంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని నందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. నిర్ణీత మెనూ ప్రకారం నకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నందర్శించి వంటశాలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు గణిత బోధన జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యానన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అనంతరం చెన్నూర్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం క్రింద చేవడుతున్న అభివృద్ధి పనులను మున్సివల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు నమయానికి విధులకు హాజరుకావాలని, విద్యార్థుల హాజరు శాతం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను పరిశీలించి వరినరాలను వరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక డ్రైవ్

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 03: వేసవి కాలంలో ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల నమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రామీణ నీటి సరఫరా ఈ.ఈ. వెంకటేష్, మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, డి.ఈ.లు, ఎ.ఈ.లతో నమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత త్రాగునీరు అందించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా త్రాగునీటి సరఫరా, మౌలిక నదుపాయాల వనితీరును మెరుగుపరచడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను నమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేవట్టాలని సూచించారు. గ్రిడ్, బల్క్ వాటర్ సప్లై పథకాల ద్వారా మున్సిపాలిటీలు, పట్టణ స్థానిక సంస్థలకు శుద్ధి చేసిన నీరు నక్రమంగా చేరేలా పర్యవేక్షించాలని, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, క్షేత్రస్థాయి తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తనిఖీ కార్యాచరణ ప్రకారం మండల స్థాయి బృందాలు అన్ని ఆవాసాలను సందర్శించి త్రాగునీటి సరఫరా పరిస్థితి, పైప్‌లైన్లలో లీకేజీలు, వాల్వ్‌ల పనితీరు, నీటి సరఫరా వ్యవస్థలోని లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, మ్యాన్‌హోల్స్‌ను క్రమం తప్పకుండా శుభ్రపరచడంతో పాటు, నీటి ట్యాంకులకు క్లోరినేషన్ నిర్వహించాలని, అవసరమైన మేరకు బ్లీచింగ్ పౌడర్ వినియోగించి త్రాగునీటి నాణ్యతను నిర్ధారించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాలలో ప్రత్యామ్నాయ నీటి వనరులు, సరఫరా మార్గాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు 1916 టోల్ ఫ్రీ నంబర్ గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, రానున్న వేసవి కాలంలో ప్రజలందరికీ సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేలా అధికారులు నమన్వయంతో వని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197